# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :77 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 22-05-2025 | పేజీలు:4 వెల: 2.00


## తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక దాడులు..

తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. రంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో మెడికల్ షాపులు, ఆర్ఎంపి క్లినికులపై తనిఖీలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగుడా రావిరాలలో శ్రీ బాలాజీ క్లినిక్ లో తనిఖీలు చేశారు. గుండ్లపల్లి నరసింహ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. స్టెరాయిడ్స్ తో పాటు 37రకాల ఇతర మెడిసిన్ సీజ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ గ్రామంలో మహమ్మద్ మసూద్ అనే వ్యక్తి ఆర్ఎంపి క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. 39 రకాల యాంటీ బయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇతర మెడిసిన్ తో పాటు 17రకాల శాంపిల్స్ సీజ్ చేశారు అధికారులు. మసూద్ క్లినిక్ కి వస్తున్న రోగులకు ఫీషియన్ శాంపిల్స్ ఇస్తున్నట్లు గుర్తించారు. ఫీషియన్ శాంపిల్స్ మార్కెట్లో అమ్మవద్దని డీసీఏ సూచించింది. 50వేల రూపాయల మెడిసిన్ ని డ్రగ్ కంట్రోల్ అధికారులు సీజ్ చేశారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా మెడిసిన్ అమ్మడం చట్టరీత్యా నేరమని కఠిన చర్యలు తప్పవని డీసీఏ హెచ్చరించింది.

## రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమే



హైదరాబాద్ : భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమేనని అన్నారు. దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్? గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు . రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు.

గాంధీ కుటుంబం త్యాగాలను తిరస్కరించలేరు..

రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని, 18 ఏళ్ల వయస్సు నుంచి యువతకు ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో వారి భాగస్వామ్యాన్ని పెంచారని రేవంత్? అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు. సచివాలయం దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై ఇదివరకు ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని, తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు. ఈ విమర్శలను తీవ్రంగా ఖండించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారంటూ.. గాంధీ కుటుంబ చరిత్రను గుర్తు చేశారు. "సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు. కానీ, దేశం కోసం త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం గొప్పతనాన్ని ఎవరూ తిరస్కరించలేరు'' అన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగినప్పుడు అమెరికా మధ్యవర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం.. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గారు మోడీ.రాహుల్ గాంధీనీ నిందించి.. చేతగాని తనం బయట పెట్టుకున్నారు.. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము.. అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.. మీ గొప్పలు చెప్పుకోండి.. మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకో.. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు.. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు.. వాళ్ళ గురించి ఏం మాట్లాడం.. దేశం ఇప్పుడు.. ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు.. దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం...



నల్లగొండ : నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉంది. కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి నాటకంలో భాగంగానే నోటీసులు.. ప్రజా సమస్యలను గాలికొదిలి నోటీసులు ఇస్తున్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ ధ్వజమెత్తారు. నల్లగొండలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని అడుగుతున్నా.. SLBC టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ కమిషన్‌ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు



హైదరాబాద్: కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు జరుగుతున్నాయన్నారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇదే సమయంలో ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకు వెళ్లారు.. కేసీఆర్ చట్టానికి అతీతులా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎంపీ మల్లు రవి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ చేయబోతున్నాయి. ముగ్గురు కలిసి ప్రజా ప్రభుత్వం మళ్ళీ రాకుండా కుట్ర చేస్తున్నారు. వీళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రజా ప్రభుత్వమే వస్తుంది. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం లేదు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టానికి అతీతులా?. ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకి వెళ్ళారు. బీహార్‌లో లాలు ప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లలేదా?. కేసీఆర్, హరీష్, ఈటల.. కమిషన్ ముందు హాజరు కావాలి. నోటీసులు అందకపోవడానికి మనం ఏమైనా అమెరికాలో ఉన్నామా?. విద్యుత్ కమిషన్ విషయంలో కేసీఆర్ తప్పు చేశారు. ఇప్పుడైనా కాళేశ్వరం కమిషన్‌కు సహకరించాలి' అని వ్యాఖ్యలు చేశారు.

## పోలీస్ కస్టడీకి సిరాజ్,సమీర్..



హైదరాబాద్,దేశవ్యాప్తంగా భారీ పేలుళ్ల కుట్రను తెలంగాణ, ఏపీ పోలీసులు భగ్నం చేసి.. విజయనగరంలో ఒకరిని, హైదరాబాద్‌లో మరొకరిని అరెస్ట్ చేశారు పోలీసులు. కోర్టులో ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించింది. తాజాగా సిరాజ్, సమీర్‌లను పోలీస్ కస్టడీకి ఇచ్చింది కోర్టు. 5 రోజులపాటు ఇద్దరిని విచారించనున్నారు పోలీసులు. సిరాజ్, సమీర్‌ల బ్యాంకు లాకర్లను ఓపెన్ చేయనున్నారు. ఇప్పటికే సిరాజ్ బ్యాంకులో రూ. 45లక్షల నగదు గుర్తించారు. సిరాజ్‌కు డీసీసీబీ బ్యాంకులో లాకర్లు ఉన్నట్లు గుర్తించారు. రెండ్రోజులుగా బ్యాంకు లాకర్లు ఓపెన్ చేసేందుకు తండ్రి ప్రయత్నం.. లాకర్లు ఓపెన్ కాకపోవడంతో అధికారులకు సమాచారం ఇచ్చాడు. దుబాయ్ నుంచి ఇమ్రాన్ డబ్బులు పంపించినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు. సిరాజ్ దగ్గర ఉన్న డబ్బులతో పేలుడు పదార్థాలు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. వరంగల్, బెంగళూరు, ముంబైలోని యువకుల పాత్రపై పోలీసుల ఆరాతీస్తున్నారు. పేలుళ్ల కుట్ర కోణం కేసులో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. సిరాజ్, సమీర్ కేసు లో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారా యువతలో విద్వేషాలు.. సున్నిత మనసులను తమ బావాజలానికి ఆకర్షితులుగా చేస్తున్న సౌదీ హ్యాండ్లర్లు.. మ్యాజిక్ లాంతర్ అనే కొత్త పంథ ద్వారా కార్యకలాపాలు.. ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, ఎక్స్ లలో పోస్టులు.. వీటికి స్పందించి అనుకూలంగా పోస్టులు పెట్టిన వారిని టార్గెట్ చేస్తున్న సౌదీ హ్యాండ్లర్లు.. ప్రతినిత్యం వారి ఖాతాపై ప్రత్యేక నిఘా..తమను తమ వైపు అనుకూలంగా మలుచుకునే పోస్టులు.. సంస్థ సానుభూతిపరులతో పరిచయం చేయించి సమావేశం ఏర్పాటు.. వారికి కావలసిన నిధులు సమకూర్చుతున్న సంస్థ.. వీరిని ఎప్పటికప్పుడు ఆపరేటింగ్ చేస్తున్న సౌదీ హ్యాండ్లర్లు.. అలా సౌదీ హ్యాండ్లర్లకు చిక్కిన సమీర్, సిరాజ్.. ఉగ్రవాద కార్యకలాపాలకు ఆకర్షితులుగా మారిన సమీర్, సిరాజ్. ఉగ్ర లింకుల కేసులో దర్యాప్తు ఏజెన్సీల దూకుడు కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లాకు చెందిన సిరాజ్ కుటుంబసభ్యుల కదలికలపై దర్యాప్తు సంస్థలు గట్టి నిఘా ఉంచాయి. సిరాజ్ బ్యాంక్ ఖాతాల్లో భారీగా నగదును గుర్తించారు. కేసు నేపథ్యంలో సిరాజ్ బ్యాంక్ ఖాతాలను సీజ్ చేశారు. అయితే డీసీసీబీ బ్యాంక్‌లో ఉన్న లాకరు తెరిచేందుకు సిరాజ్ తండ్రి విఫలయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఖాతాను సీజ్ చేయడంతో లాకర్ తెరవటానికి కుదరదని సిరాజ్ తండ్రికి బ్యాంక్ అధికారులు తేల్చి చెప్పారు. ఈ విషయంపై రెండు రోజుల పాటు బ్యాంక్ అధికారులను సిరాజ్ తండ్రి కలిసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఏఎస్ఐగా పని చేస్తున్న సిరాజ్ తండ్రితో పాటు కుటుంబ సభ్యుల కదలికలపై దర్యాప్తు సంస్థలు మరింత నిఘా పెట్టాయి.

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ సంచలన ఆరోపణలు..



న్యూఢిల్లీ, నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు గుప్పించింది. ఈ నేరంలో వీరు 142 కోట్ల రూపాయల లబ్ధి పొందారని పేర్కొనింది. ఈరోజు ఢిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ తరపు లాయర్ ఈ వాదనలు వినిపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో సోనియా, రాహుల్ గాంధీలకి గతంలో పలుమార్లు ఈడీ అధికారులు విచారణ చేశారు. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి నడిపించారన్న ఫిర్యాదులతో ఈడీ, సీబీఐ విచారణ చేపట్టింది. సీబీఐ దర్యాప్తు మధ్యలోనే నిలిచిపోయినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం ఇంకా కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబర్లో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ. 661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు స్టార్ట్ చేసింది. కాగా, ఇందులో భాగంగా ఢిల్లీ, ముంబై, లక్నో భవనాలకు ఈడీ నోటీసులు అంటించినట్లు తెలిపింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారు ఖాళీ చేయాలని వెల్లడించింది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని చెప్పింది. అక్రమ చెలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ కొనసాగుతుంది అన్నారు. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ.. అందులో కాంగ్రెస్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను వెల్లడించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేయగా.. దీనిపై తాజాగా విచారణ కొనసాగింది.

## ప్రపంచవ్యాప్తంగా మోడీ ఇమేజ్ డ్యామేజ్ అయింది..

న్యూఢిల్లీ,భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి, ప్రజలను మభ్య పెట్టేందుకే అఖిలపక్షం ఏర్పాటు చేసి ఎంపీలను విదేశాలకు పంపిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపణలు చేశారు. వరల్డ్ వైడ్ గా మోడీ ఇమేజ్ డ్యామేజ్ అవ్వడంతో ఈ విధంగా నష్ట నివారణ చర్యలకు దిగాడని విమర్శలు గుప్పించారు. 2014 వరకు అఖిలపక్షాన్ని ఐక్యరాజ్యసమితికి పంపించి ఇండియా వాణిని వినిపించే సంప్రదాయం ఉండేది.. కానీ, ఆ సంప్రదాయాన్ని నరేంద్ర మోడీ ఆపివేశారని జైరాం రమేశ్ మండిపడ్డారు. ఇక, ఆపరేషన్ సింధూర్ తర్వాత పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత్ ఎంచుకున్న బలమైన విధానాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు పలు పార్టీలకు చెందిన ఎంపీలు, మాజీ ఎంపీలతో 7 టీమ్స్‌ను ఏర్పాటు చేసి విదేశాలకు పంపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, మోడీ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయంపై పెద్ద ఎత్తున రాజకీయ రగడ కొనసాగుతుంది. ఎవరెవరిని పంపాలన్న విషయంలో ఆయా పార్టీలకే వదిలేసి ఉండాలని కొందరు పేర్కొనగా.. అది పూర్తిగా ప్రభుత్వ నిర్ణయమని కేంద్ర మైనార్టీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.



## ప్రొఫెసర్ అలీ ఖాన్ మహ్మదాబాద్‌కు ఊరట.. బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ,హర్యానా అశోక విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అలీ ఖాన్ మహ్మదాబాద్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆపరేషన్ సిందూర్‌పై సోషల్ మీడియాలో ఉద్రిక్తతలు కలిగించేలా పోస్టులు పెట్టారు. దీంతో ఆయనపై కేసు నమోదు కావడంతో ఆదివారం ఢిల్లీలో హర్యానా పోలీసులు అరెస్ట్ చేశారు.

బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా బుధవారం మధ్యంతర బెయిల్ లభించింది. అయితే ఇకపై ఆన్‌లైన్‌లో ఎలాంటి వ్యాసాలు గానీ.. పోస్టులు గానీ పెట్టొద్దని.. ఎలాంటి ప్రసంగాలు చేయొద్దని సూచించింది. ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కు ఉన్నప్పటికీ ప్రొఫెసర్ ప్రకటనలు మాత్రం కుక్క ఈలలు అని పిలువబడే దానికి సమానం అని ధర్మాసనం పేర్కొంది. ప్రొఫెసర్ ఉపయోగించిన పదాలు ఇతరులను అవమానించడానికి, అసౌకర్యాన్ని కలిగించడానికి ఉపయోగించబడ్డాయని అభిప్రాయ పడింది. మహ్మదాబాద్‌పై కేసును దర్యాప్తు చేయడానికి ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని హర్యానా డీజీపీని సుప్రీంకోర్టు ఆదేశించింది. సోషల్ మీడియా పోస్టులో మహిళా అధికారులు కల్నల్ సోఫియా ఖురేషి మరియు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు గురించి ఆయన వ్యాఖ్యానించారు. ఈ పోస్టు విమర్శలకు దారి తీసింది. హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ కూడా తప్పుపట్టింది. దీంతో మే 12న నోటీసు జారీ చేసింది. ప్రొఫెసర్ వ్యా?్యలు మతపరమైన ఉద్రిక్తతలకు దారి తీస్తాయని పేర్కొన్నారు.




## మోదీ ప్రభుత్వంపై కోర్టుకెక్కిన తమిళనాడు ప్రభుత్వం



చెన్నై:జాతీయ విద్యావిధానం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య గత కొంతకాలంగా ఓ యుద్ధమే జరుగుతోంది. కేంద్రం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని స్టాలిన్ ప్రభుత్వం ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తోంది. ఈ సూత్రం ప్రకారం, విద్యార్థులు ఇంగ్లిష్ మరియు ప్రాంతీయ భాషతో పాటు మూడో భాషను కూడా నేర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, జాతీయ విద్యావిధానం ముసుగులో కేంద్రం తమపై హిందీ భాషను బలవంతంగా రుద్దుతోందని తమిళనాడు ప్రభుత్వం మండిపడుతోంది. ఈ అంశంలో స్టాలిన్ ప్రభుత్వం తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. జాతీయ విద్యా విధానం అమలు చేయడం లేదన్న కారణంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన రూ. 2,151 కోట్ల నిధులను నిలిపివేసిందని కోర్టుకు తెలిపింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. పాఠశాల విద్య కోసం ఉద్దేశించిన సమగ్ర శిక్ష పథకం అవసరాలకు అనుగుణంగా తమిళనాడు ఉందని గతేడాది ఫిబ్రవరి 16న జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు (Project Approval Board) సమావేశంలో కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం తన పిటిషన్‌లో ప్రస్తావించింది. ఆ తర్వాత ఈ పథకం కింద ఖర్చు కోసం రూ. 3,585.99 కోట్ల నిధుల కేటాయింపు జరిగిందని పేర్కొంది. ఇందులో 60:40 నిష్పత్తి ప్రకారం, కేంద్రం వాటా రూ. 2,151 కోట్లు అని తెలిపింది. ఈ నిధులు గత ఏడాది ఏప్రిల్ 1 నుంచే రాష్ట్రానికి చెల్లించాల్సి ఉందని తెలిపింది.

## సంపాదకీయం

గురువారం 22-05-2025

### మానసిక రుగ్మతలతో మొదటికే మోసం

మానసిక ఆరోగ్యమే జీవిత వికాసం. మానసిక ఆరోగ్య సమస్యల వల్ల జీవితాలు ఛిన్నాభిన్నమవుతున్నా యి. ఈ సమస్యల వల్ల ఉత్పాదకతకు నష్టం వస్తోందన్న అంశంపై ఎకనామిక్ సర్వే 2024 మొట్టమొదటిసారి దృష్టి కేంద్రీకరించింది. దేశంలోని వయోజనుల్లో 10.6% మంది మానసిక రుగ్మతలకు గురవుతున్నారని ఈ సర్వే అంచనా వేసింది. మానసిక ఆరోగ్య సమస్యల వల్లనే 2012 నుంచి 2030 కాల పరిధిలో 1.03 ట్రిలియన్ డాలర్ల మేరకు దేశంలో ఆర్థిక నష్టాలు ఎదురవుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. ఈ సమయంలో యువభారతీయులు ఎదుర్కొనే మానసిక సమస్యలు మరింత ఎక్కువవుతాయని సూచిస్తోంది. దీని వల్ల విద్యా పనితీరు, సామాజిక ప్రవర్తనపై విపరీత ప్రభావం చూపించి, విద్యార్థుల పాలిట వ్యసనాలను ప్రేరేపిస్తుంది. ఉన్నత విద్యలో పోటీ కూరత్వం, సరైన ఉద్యోగాలు దొరకడంలో కష్టాలు, ఒత్తిడి స్థాయిలను, ఆందోళన లను పెంచుతున్నాయి. ఎపిక ప్రక్రియల తీరు వల్ల ప్రతిభావంతులైన అనేక మంది విద్యార్థులకు కూడా వ్యతిరేక ఫలితాలు ఎదుర్కోవలసి వస్తోంది. ఉన్నత చదువుల కోసం అమెరికాలో ఉన్నత చదువులను ఆశించే విద్యార్థుల వీసాలపై వేటువేయడం అనేక మంది భారతీయ విద్యార్థుల భవిష్యత్ అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతోంది. కేరళలో భయంకరమైన డ్రగ్ సంక్షోభానికి విద్యాసంస్థలు కేంద్రాలుగా అవతరించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ అనారోగ్యానికి మూలం సామాజిక ఆర్థిక అంశం. ఇది చట్టపరంగా పరిష్కరించాల్సిన సమస్య. అన్ని విధాలా అవకాశాలు కోల్పోయి కుంగుబాటుకు గురైన యువత మానసిక దౌర్బల్యాల వల్ల వ్యసనాలకు బానిస కావడం ఆయా కుటుంబాలకు, సమాజానికి తీవ్ర సమస్యగా తయారవుతోంది. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వకపోవ డం, స్వీయ భద్రత కల్పించకపోవడం విద్యావ్యవస్థ వైఫల్యాలు యువత స్వయంగా పెడదారిపట్టడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. మానసిక ఆరోగ్యంపై సోషల్ మీడియా ప్రభావం కూడా పనిచేస్తోంది. అందుకనే 16 ఏళ్ల లోపువారికి సోషల్ మీడియా వినియోగాన్ని ఆస్ట్రేలియా నిషేధించింది. ఈ దేశంలో సైబర్ బెదిరింపులు, పోర్నోగ్రఫీ స్క్రీన్ ఎడిక్షన్‌కు బానిస కావడం, తదితర అనర్థాలను విద్యావేత్తలు, తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నప్పటికీ తమ పిల్లల్లో అనారోగ్య లక్షణాలు, ఒంటరితనం, తదితర విపరీతాల వల్ల మనసులకు తీవ్ర నష్టం అవుతుండడాన్ని గమనించలేకపోతున్నారు. మనదేశంలో మానసిక ఆరోగ్యానికి సరైన ప్రాధాన్యం లభించడం లేదు. మానసిక రుగ్మతల్లో సగం వ్యక్తికి 14 ఏళ్ల వయసు వచ్చే ముందే తొలిసంకేతాలు చూపుతాయి. మూడొంతుల రుగ్మతలు 24 ఏళ్లకు ముందే ప్రారంభమవుతాయి. కౌమార దశలో 20% కంటే తక్కువ, పెద్దల్లో 44%వరకు మాత్రమే ప్రజలకు అవసరమైన చికిత్స లభిస్తోంది. వైద్యపరంగా ఎంతో పురోగతిలో ఉన్న అమెరికాలో ప్రతి ఐదుగురిలో ఒకరు మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రతి 25 మందిలో ఒకరు స్కిజో ఫ్రేనియా, బైపోలార్ డిజార్డర్ వంటి తీవ్ర సమస్యలతో సతమతం అవుతున్నారు. భారతదేశంలో ప్రతి 20 మందిలో ఒకరు కుంగుబాటుతో బాధపడుతున్నారని జాతీయ మానసిక ఆరోగ్య వ్యూహం (ఎన్ఎమ్‌హెచ్ఎస్) 201516 అధ్యయనంలో రుజువైంది. లాన్‌సెట్ సైకియాట్రీ 2017లో అధ్యయనం ప్రకారం భారత దేశజనాభాలో 14.3% మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. జాతీయ నేర గణాంకాల సంస్థ లెక్కల ప్రకారం 2019లో 1,39,123 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇవి 3.4% పెరిగాయి. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ 201516లో దేశవ్యాప్తంగా చేసిన అధ్యయనం ప్రకారం 15 కోట్ల మంది భారతీయులకు చురుకైన మానసిక ఆరోగ్యం అవసరం. ఇందులో చికిత్స పొందుతున్న వారు 3 కోట్ల మంది కన్నా తక్కువే. భారతదేశం ప్రస్తుతం తన మొత్తం ఆరోగ్య బడ్జెట్‌లో మానసిక ఆరోగ్యం కోసం వెచ్చిస్తున్నది అతిస్వల్పం. అదికూడా పూర్తిగా వ్యయం కావడంలేదు. 2019లో రూ. 62,398 కోట్ల ఆరోగ్య సంరక్షణ బడ్జెట్‌లో జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమాలకు నిధుల కేటాయింపు రూ. 50 కోట్ల నుంచి రూ. 40 కోట్లకు తగ్గింది. అంటే దేశ ఆరోగ్య బడ్జెట్‌లో మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం కేటాయిస్తున్నది 0.06% మాత్రమే. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) 2021 డేటా ప్రకారం దేశంలో 13,000 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఒ) అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్ మంది కుంగుబాటుకు గురవుతున్నారని, 2030 నాటికి అభిజ్ఞ, అభివృద్ధి, మేధో, మానసిక, శారీరక, ఇంద్రియ లేదా బహుళ కారకాల వల్ల వైకల్యాలు ఏర్పడే పరిస్థితికి దారి తీయవచ్చు. నైరాశ్యభారం దేశంలో కొనసాగడానికి కారణాలు తెలుసుకోవడానికి 2024లో అధ్యయనాలు కొనసాగాయి. 56 మిలియన్‌కు పైగా మంది నైరాశ్యంతో సతమతమవుతున్నారని తేలింది. ప్రతి 150 మందిలో ఒకరు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వీరిలో 70% మంది ఎలాంటి చికిత్సకు నోచుకోకుండా ఉండిపోతున్నారు. ఈ మానసికి స్థితి అసమతుల్యతను తక్కువ మానసిక స్థితి, శక్తి క్షీణించడం, ఆసక్తి కోల్పోవడం, స్వీయహాని ఆలోచనలు వంటి లక్షణాలుగా వర్గీకరిం చారు. ఇవి కాక ఉన్మాదపు పోకడలు కనిపిస్తుంటాయి. ఆత్మహత్యలతో జీవితాలను అంతం చేసుకున్న 60% మందిపై పరిశోధన కేంద్రీకరించగా, కుంగుబాటు, మానసిక స్థితి అసమతుల్యత వల్లనే ఇది జరిగిందని వెలుగులోకి వచ్చింది. దేశంలో మానసిక ఆరోగ్యం చిత్రాన్ని పరిశీలిస్తే అనేక కారణాలు దీనితో ముడిపడి ఉంటున్నాయి, విద్యార్థులు, యువకుల విషయంలో భౌతికపరమైన అంశాల కోసం అన్వేషణ తీవ్రమైన పోటీగా మారడం, విశ్రాంతిపైన, ఒత్తిడి తగ్గించుకోవడం పైన దృష్టి పెట్టకపోవడం, ఫలితంగా జీవితాల్లో కుంగుబాటు పెరుగుతోంది. వీటన్నిటితో కలిపి ఇంటర్నెట్, సోషల్ మీడియాలతో విపరీతమైన ఒత్తిడులు పెరుగుతున్నాయి. మానసిక ఆరోగ్య సమస్యలను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు ప్రారంభించింది. అందులో నేషనల్ టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ (టెలి మానస్ ), ఆయుష్మాన్ భారత్, హెచ్‌డబ్లుసి స్కీమ్ ఉన్నాయి. టెలిమాన్సాస్ 24 గంటలూ మానసిక వైద్యాన్ని ఉచితంగా టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ ద్వారా అందిస్తుంది. ఆయుష్మాన్ భారత్ స్కీమ్ మానసిక వైద్య సేవలను ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కింద సమన్వయం చేసి అందిస్తుంది. మానసిక అనారోగ్యాన్ని కల్పించే అంశాలు రానున్న కాలంలో మరీ ఎక్కువయ్యే పరిస్థితులున్నాయి. క్రియాశీలకంగా ముందు చూపుతో వ్యవహరిస్తే సమర్థవంతమైన ప్రత్యామ్నాయా లు లభిస్తాయి.

# దౌత్యబృందాల్లో రాజకీయం!



న్యూఢిల్లీ,పహల్గాం ఘటన అనంతరం పాకిస్తాన్ భరతం పట్టేందుకు, సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న ఆ దేశం వైఖరిని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టేందుకు భారత్ వ్యూహాత్మకంగా ముందుకు కదులుతోంది. సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం, పాక్‌తో వాణిజ్య, వ్యాపార ఒప్పందాలను తెగతెంపులు చేసుకోవడం, దేశంలో తిష్ఠవేసిన పాకిస్తానీయులను వెనక్కి పంపించడం వంటి చర్యలు చేపడుతూనే దాయాది దేశంలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసింది. ఒకవిధంగా పాకిస్తాన్‌ను అష్టదిగ్బంధం చేసేందుకు పావులు కదుపుతోంది. విదేశాలకు ప్రతినిధి బృందాలను పంపించాలని నిర్ణయించడం అందులో భాగమే. వివిధ దేశాలలో ప్రభుత్వాధినేతలను కలసి, ఆపరేషన్ సిందూర్ గురించి వివరించడంతోపాటు ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాక్ నిర్వాకాన్ని వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. సుమారు ఎనిమిదిమంది చొప్పున సభ్యులుగల ఈ బృందాలు ఆయా దేశాల రాజధానులకు వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధమైంది. ఒక విధంగా ఉగ్రవాదంపై అలుపెరగని పోరాటం చేస్తున్న భారత్‌కు అంతర్జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టడంతోపాటు పాక్‌ని ఏకాకిని చేయడం ఈ వ్యూహంలో భాగం. అయితే, అఖిలపక్ష ప్రతినిధి బృందాల రూపకల్పన వివాదాస్పదం కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రతినిధి బృందాలలో ఒక దానికి తమ పార్టీ సీనియర్ నేత శశిథరూర్‌ను ఎంపిక చేయడం కాంగ్రెస్‌కు కంటగింపుగా మారింది. వాస్తవానికి విదేశాలకు పంపే ప్రతినిధి బృందాలకోసం పార్టీ నేతల పేర్లు ఇవ్వాలన్న కేంద్రం కోరికపై కాంగ్రెస్ ఎంపిక చేసిన నలుగురిలో శశిథరూర్ పేరు లేదు. ఆనంద్ శర్మ, గౌరవ్ గొగోయ్, సయ్యద్ నసీర్ హుసేన్, అమరీందర్ రజా పేర్లను కాంగ్రెస్ ఇవ్వగా, ఆనంద్ శర్మ ఒక్కరినే పరిగణనలోకి తీసుకున్న కేంద్రం, మిగిలిన ముగ్గురినీ తన ఇచ్ఛమేరకే ఎంపిక చేసింది. దీనినిబట్టి కేంద్రం ముందుగానే పేర్లను నిర్ణయించుకుని, కంటితుడుపుగా తమను పేర్లు అడిగినట్లు స్పష్టమవుతోందన్న కాంగ్రెస్ విమర్శలో హేతుబద్ధత లేకపోలేదు. అదే సమయంలో ఉత్తమ పార్లమెంటేరియన్ గా, చక్కటి వాగ్ధాటి కలిగిన నేతగా, అంతర్జాతీయ వేదికలపై భారత్ తరఫున తడుముకోకుండా మాట్లాడే తిరుగులేని వక్తగా పేరొందిన శశిథరూర్ పేరును కాంగ్రెస్ ఎందుకు ప్రతిపాదించలేదు? దీనికి కారణాలు లేకపోలేదు. గత కొంతకాలంగా శశిథరూర్ కాంగ్రెస్‌తో అంటీముట్ట నట్టుగా ఉంటూ, బిజెపికి దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. మోడీ సమర్థుడైన నేత అని, ఆయన నాయకత్వం దేశానికి అవసరమని శశిథరూర్ చేసిన వ్యాఖ్యలు సహజంగానే కాంగ్రెస్‌కు ఆగ్రహం తెప్పించాయి. దానికితోడు ఇటీవల తిరు వనంతపురంలో జరిగిన విజింజం ఓడరేవు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఒకే వేదికపై తాను, శశిథరూర్ పాల్గొనడాన్ని చూసి న కొందరు కాంగ్రెస్ నేతలకు ఇక నిద్రపట్టదంటూ చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి. ఈ వివాదాలు ఎలా ఉన్నా, అంతర్జాతీయ స్థాయిలో భారత్ వైఖరిని విప్పిచెప్పేందుకు వెళ్లే ప్రతినిధి బృందాలకు దీటైన నేతలను పంపించడం ఆయా పార్టీల బాధ్యత. వాస్తవానికి కాంగ్రెస్ ప్రతిపాదించిన నేతలం దరూ సమర్థులే అయినా, వారందరూ సీనియర్ రాజకీయ నేత, రచయిత, మాజీ దౌత్యవేత్త అయిన శశిథరూర్ తరువాతేనని చెప్పవచ్చు. ఆయన ప్రస్తుతం విదేశీ వ్యవహారాల కమిటీకి ఛైర్మన్ గానూ వ్యవహరిస్తున్నారు. గతంలో ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ పదవికి పోటీ పడ్డారనే సంగతి విస్మరించకూడదు. బిజెపి శశిథరూర్‌ను ఎంపిక చేయడం ద్వారా స్వామికార్యంతోపాటు స్వకార్యాన్ని కూడా నెరవేర్చుకోగా, కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడిన ఎలుక చందంగా మారింది. శశిథరూర్ లాంటి ప్రతిభావంతుడిని ఎంపిక చేయకపోవడానికి సరైన కారణాలు చెప్పలేని స్థితిలో ఆ పార్టీ కేంద్రం వైఖరిని తూలనాడటమే పనిగా పెట్టుకుంది. అదే సమయంలో కాంగ్రెస్‌లో ఉండటం వేరు, కాంగ్రెస్‌తో ఉండటం వేరు అంటూ శశిథరూర్‌ను ఉద్దేశించి పార్టీ వ్యాఖ్యలు వాస్తవంగా తోస్తాయి. శశిథరూర్ కాంగ్రెస్‌లో ఉంటూ ఎన్నో పదవులు పొందారు. ఇప్పటికీ పార్టీలో ఆయన కీలకమైన అగ్రనేతల్లో ఒకరిగా కొనసాగుతున్నారు. అలాంటి వ్యక్తి పార్టీ మారాలని అనుకుంటే, ముసుగులో గుద్దులాటలు దేనికి? హుందాగా తన పదవికి రాజీనామా చేసి, కమలనాథుల పంచన చేరితే కాదనేవారెవరు? దేశప్రతిష్ఠను ఇనుమడింపజేసేందుకు ఉద్దేశించిన అఖిలపక్ష బృందాల ఎంపిక విషయంలో రాజకీయ విభేదాలు, స్వార్థ ప్రయోజనాలు తెరపైకి రావడం గర్హనీయం.

# హిమంత పాలనలో నేరాల చిక్కుముడి

జమ్ము కశ్మీర్: అసోంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో ప్రభుత్వం నేరాల రేటును తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించిందని తరచు చెబుతూనే ఉంది. ఇందుకు బలమైన పోలీసింగ్ చర్యలను ఉటంకిస్తోంది. అయితే, ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లో పహల్గాంలో టెర్రరిస్ట్ దాడి వంటి సంఘటనల తర్వాత అసమ్మతి వ్యక్తం చేసిన వారి అరెస్టులతోపాటు, శాంతిని గొప్పగా ప్రదర్శించడానికి కొద్దిగా మాత్రమే కేసుల నమోదును రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపణలు వచ్చాయి. అందువల్ల స్పష్టమైన చిత్రం తెలియాలం టే, అసోం లో నేరాల ధోరణులు, ప్రభుత్వ విధానాలు, దాని చర్యల సామాజిక చిక్కులను విమర్శనాత్మకంగా పరిశీలించాలి. అందుకు అందుబాటులో ఉన్న డేటా, నివేదికలే వాడుకోవాలి. అసోంలో నేరాల రేటు తగ్గుదల గురించి ముఖ్యమంత్రి బిశ్వ శర్మ పదేపదే హైలైట్ చేశారు. ఆయన ప్రకటన ప్రకారం లక్ష జనాభాకు నేరాల రేటు 2020లో 349 ఉండగా, 2024లో 139కి తగ్గింది. అంటే 60% తగ్గిందన్నమాట. మొత్తం నమోదైన క్రిమినల్ కేసులు 2020లో 1,21,609 ఉంటే, 2024లో 50,215 కి తగ్గాయని అదేకాలంలో చార్జిషీట్ రేటు 44.8% నుంచి 66.7 శాతానికి, నేరారోపణ రేటు 5.5% నుంచి 25 శాతానికి పెరిగిందని తెలుస్తోంది. మహిళలపై నేరాలు బాగా తగ్గాయి. 2020లో 26,352 కేసులు ఉండగా, 2024లో 5,555కి తగ్గాయి. బాల్యవివాహాలను కఠినంగా అరికట్టారు. కేసుల నమోదు 2020లో 138 నుంచి 2023 లో 5,498కి పెరిగాయి. అదనంగా అసోం పోలీసులు 2020 నుంచి రూ. 2,885 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. 2024లోనే 3,323 మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసులు నమోదు చేశారు. అయితే ఈ గణాంకాలపై వివాదాలు లేకపోలేదు. నమోదైన కేసుల సంఖ్య తగ్గుదల, వాస్తవంగా జరిగిన నేరాల కంటే తక్కువగా ఈ నివేదికలు ఉన్నాయని విమర్శకులు వాదిస్తున్నారు. నేరాల సంఖ్యలను తగ్గించి, కేసుల నమోదునూ పరిమితం చేయాలని పోలీసు స్టేషన్లకు ముందే సూచించారనే ఆరోపణలున్నాయి. ఇది సెలెక్టివ్ పోలీసింగ్‌పై వ్యక్తమవుతున్న ఆందోళనలకు అద్దంపడుతోంది. ఉదాహరణకు 2024 నివేదిక ప్రకారం శర్మ పదవీకాలంలో మొదటి 15 నెలల్లో 171 కేసులు నమోదయ్యాయి. ఫలితంగా 56 మంది మరణించారు. 139 మంది గాయపడ్డారు. అయితే చట్టవిరుద్ధమైన చర్యలు, నేరాల నివేదికలపై వాటి ప్రభావం గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రశాంత భూషణ్ వంటి న్యాయవాదులు నకిలీ ఎన్‌కౌంటర్‌లు అని విమర్శించిన ఈ ఎన్‌కౌంటర్లు, దొంగతనం, గృహహింస లేదా దోపిడీ వంటి రోజువారీ నేరాల దర్యాప్తును తప్పుదోవపట్టిస్తున్నాయి. ఈ ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు పరిశీలన, అసోంలో చట్టం అమలులో పారదర్శకతను, జవాబుదారీతనంతో తలెత్తే సమస్యలను నొక్కి చెబుతోంది. అంతే కాకుండా, మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని ప్రభుత్వం ప్రకటిస్తుండగా, 2025 మొదటి రెండు నెలల్లో అసోంలో 121 అత్యాచార కేసులు నమోదయ్యాయి. 2024లో 1,019 కేసులు, 2023లో 989 కేసులు, 2022 లో 1,113 కేసులు నమోదయ్యాయి. ఈ సంఖ్యలు 2021, 2020లో వరుసగా 1,733, 1657 కేసుల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, మహిళలపై నేరాలు నిరంతర సవాలుగా కొనసాగుతున్నాయని సూచిస్తున్నాయి. బాల్యవివాహాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం ప్రశంసనీయమే. అయినా, ముఖ్యమైన సమస్యలను మరుగున పడేటట్లు చేస్తోంది. ఉదాహరణకు అసోంలో సంభవించిన వరదలలో 2024లో 113 మంది చనిపోగా, 3.3 మిలియన్ల మందిని ప్రభావితం చేసింది. విస్తృత ప్రజాభద్రతా చర్యల అవసరాన్ని హైలైట్ చేస్తోంది. పోలీసులు కేవలం రాజకీయ భద్రతలకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు కన్పిస్తోంది. ఈ వక్రీకరణ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ప్రజల భద్రత కన్నా విమర్శకుల నోరు మూయించడంపైనే పోలీసులు ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని అనిపిస్తోంది. పహల్గాం ఊచకోత, సామాజిక సమీకరణలు జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న టెర్రరిస్టుల దాడి, 26 మంది పౌరులు, ముఖ్యంగా హిందూ పర్యాటకుల హత్య అసోం లో తీవ్రప్రభావాన్ని చూపింది. లష్కరే తోయిబా అనుబంధ సంస్థగా అనుమానిస్తున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్) దుండగులు జరిపిన దాడి దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రగిల్చింది. భద్రతా చర్యల సమీక్షను తీవ్రతరం చేసింది. అసోంలో ప్రభుత్వం తన సంతాపాన్ని వ్యక్తం చేయడమే కాక, బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించింది.



అయితే, ఈ దాడికి సంబంధించి జాతీయ వ్యతిరేక ప్రకటనలు, పాక్ అనుకూల ప్రకటనలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు వివాదాస్పదంగా మారాయి. ఏప్రిల్ 28వ తేదీలోగానే పాక్‌ను సమర్థించిన లేదా ప్రభుత్వ భద్రతా చర్యలను విమర్శించినందుకు అసోం పోలీసులు ఎఐయుడిఎఫ్ ఎంఎల్ఎ అమీనుల్ ఇస్లాం సహా 27 మందిని అరెస్ట్ చేశారు. పహల్గాం, 2019 పుల్వామా దాడులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలు అని ఆరోపించినందుకు ఇస్లాంపై దేశద్రోహం కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ధధీచి డింపుల్ వంటి వ్యక్తులను అదుపులోకి తీసుకోవడమే కాక, పలువురిని అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి శర్మ ఈ అరెస్టులను సమర్థించుకుంటూ, అసోం సర్కార్ పాక్‌కు మద్దతు ఇవ్వడాన్ని సహించబోదని, నేరాలకు అలవాటుపడిన వారిపై జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ)ను ప్రయో గిస్తుందని స్పష్టంగా ప్రకటించారు. ప్రభుత్వం ఈ అరెస్టులను, అసమ్మతివా దులను అణచి వేసేందుకు, ముఖ్యంగా ముస్లింలను టార్గెట్ చేసుకుని సామాజిక విభజనను పెంచుతోందని, దీని ద్వారా సామాజిక అంతరాలను మరింత పెంచుతోందని సోషల్ మీడియాలో విమర్శకులు ఆరోపించారు. సిఎం శర్మ చర్యలు దుర్మార్గపు ఇస్లామోఫోబియాను ప్రతిబింబిస్తున్నాయని, 58 అరెస్టులు యుద్ధ వ్యతిరేక వ్యాఖ్యలు, ప్రభుత్వ విమర్శలకు సంబంధించినవని ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కలపై స్వతంత్ర ధ్రువీకరణలు లేకపోయినా అతిని హైలైట్ చేస్తోంది. ఇక్కడ భిన్నాభిప్రాయాలను జాతివ్యతిరేకత ముద్రవేస్తున్నారు. విమర్శకులను దేశద్రోహులుగా చిత్రీకరించే శర్మ వాక్చాతుర్యం మెజారిటీ భావాలను ప్రోత్సహించవచ్చు. సుప్రీం కోర్టు దేశద్రోహం ఆరోపణలకు సంబంధి ంచి నిర్దుష్టమైన పరిమితులు పేర్కొంది. హింసను ప్రేరేపించినట్లు ఉంటేనే దేశద్రోహంగా భావించాలని పేర్కొంది. కానీ, పోలీసులు ఈ అంశంతో సంబంధం లేని కేసులలో అభియోగాలు నమోదు చేస్తూనే ఉన్నారు. పహల్గాం దుర్ఘటన తర్వాత 2025లో జరిగిన అరెస్టులు యుద్ధ వ్యతిరేక లేదా శాంతి కోరుకునే వాదనతో కూడిన వ్యాఖ్యలతో సహా అన్నీ దేశ వ్యతిరేక కార్యకలాపాలు గానే పరిగణించడాన్ని సూచిస్తున్నాయి. ఇది భావప్రకటనా స్వేచ్ఛపై అంతర్జాతీయ ప్రమాణాలను ఉల్లంఘించడమే. అసోంలోని విభిన్న వర్గాలను ఏకంచేయాలనే శర్మ వాదన, ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి లక్ష్యాలకు విరుద్ధంగా ఉంది. స్వేచ్ఛ, వాక్ స్వాతంత్రం భావనలపై అణచివేత, నేరాలను తగ్గించి చూపే నివేదికలు, ప్రజాస్వామ్య సూత్రాలను దెబ్బతీసి, 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రం లో అశాంతిని రేకెత్తించే ప్రమాదం ఉంది. అసోం ఎంతో శాంతియుతంగా ఉందని చిత్రీకరించేందుకు, కొన్ని కేసులను నమోదు చేయవద్దని ఆదేశాలు వచ్చాయనే ఆరోపణ ఆందోళన కలిగిస్తోంది. అందిన డేటా ఈ అంశాన్ని నిర్ధారించకపోయినా, నమోదైన కేసులు మాత్రం బాగా తగ్గాయి. 2020లో 1,21,609 కేసులు నమోదైతే, 2024లో 50,215 కేసులో నమోదు కావడం నిజంగా కేసులు తగ్గాయా లేక కొన్ని కేసులనే నమోదు చేస్తున్నారనే వాదనను ప్రతిబింబిస్తున్నదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2022 ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం అసోంలో నేరాల రేటు పెరగడానికి కారణం ముఖ్యంగా మహిళలపై నేరాల సంఖ్య పెరగడం. గతంలో డేటా వాస్తవ నేరాల స్థాయిని సూచిస్తోంది. అకస్మాత్‌గా నేరాల తగ్గుదల ఫిర్యాదులను బాగా వడపో స్తున్నారని సూచిస్తోంది. ముఖ్యంగా చిన్న నేరాలను నమోదు చేసి ఉండకపోవచ్చు. ఇదే నిజమైతే పోలీసులు, ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతింటుంది. బాధితులు నేరాలపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనుకంజ వేయవచ్చు.

## భారత మామిడి ఎగుమతులపై ఆంక్షలు

న్యూఢిల్లీ,భారత మామిడి ఎగుమతులపై అమెరికా వ్యవహరిస్తున్న తీరు కారణంగా భారీగా నష్టాలు కలుగబోతున్నాయి. అమెరికాలోని లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా వివిధ విమానాశ్రయాలకు భారత్ నుంచి 15 కంటైనర్లలో మామిడి షిప్‌మెంట్లు వెళ్లాయి. డాక్యుమెంటేషన్ లోపాల పేరుతో అమెరికా అధికారులు ఎగుమతైన ఆ మామిడి పండ్లను తిరస్కరించారు. అమెరికా నిర్ణయం మామిడిపండ్ల ఎగుమతిదారులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఆ మామిడిపండ్లను తిరిగి భారత్‌కు తీసుకొచ్చినా అది తీవ్ర ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పాడైపోయే అవకాశం ఎక్కువే. దీంతో ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్న చాలా మంది ఎగుమతిదారులు మామిడి సరకును అమెరికాలోనే పడేయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచంలోనే మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉన్నది. అమెరికా.. భారత్‌కు ప్రధాన దిగుమతిదారుగా ఉన్నది. ఇంత పెద్ద మొత్తంలో భారత్ నుంచి ఎగుమతి అయిన మామిడిపండ్లను సరైన డాక్యుమెంటేషన్ లేదనే కారణంతో అమెరికా తిరస్కరించటం చర్చనీయాంశంగా మారింది. అమెరికా చర్యతో ఐదు లక్షల డాలర్ల అంటే రూ. 4.27 కోట్ల నష్టాన్ని ఎగుమతి దారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఈనెల 8, 9 తేదీలలో.. అమెరికాకు ఎగుమతి అయ్యే ఈ మామిడి పండ్లు ముంబయిలో ఇర్రేడియేషన్ ప్రక్రియకు వెళ్లాయి. అమెరికాకు ఎగుమతి కావాలంటే ఈ ప్రక్రియ తప్పనిసరి. మామిడిలో తెగుళ్లు తొలగించటానికి, అవి ఎక్కువ కాలం ఉండటానికి పండ్లను నియంత్రిత ఇర్రేడియేషన్‌కు పంపుతారు. ఈ ప్రక్రియ జరిగినప్పటికీ.. అక్కడి అమెరికా అధికారులు మాత్రం డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లను కారణంగా చూపెడుతూ ఎగుమతిని తిరస్కరించారు. ముఖ్యంగా, పీపీక్యూ 203 ఫారంలో తప్పులు దొర్లాయని చెప్పారు. పీపీక్యూ 203 ఫారం సరిగ్గా జారీ చేయని కారణంగా సరకును తిరస్కరించినట్టు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తెలిపింది. సరకును వెనక్కి పంపటమో, ధ్వంసం చేయటమో చేయాలని చెప్పింది. వెనక్కి పంపేందుకు అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదని అమెరికా వ్యవసాయ విభాగం స్పష్టం చేసినట్టు వ్యాపారులు తెలిపారు. ముంబయిలోని ఇర్రేడియేషన్ కేంద్రంలో యుఎస్‌డిఎ ప్రతినిధి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరుగుతుందని వారు అన్నారు. అమెరికాకు మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన పిపిక్యూ203 ఫారమ్‌ను ఆ ప్రతినిధే ధ్రువీకరించాలి. ఇర్రేడియేషన్ కేంద్రంలో జరిగిన పొరపాట్లకు మేము నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఎగుమతిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇర్రేడియేషన్‌కు సంబంధించిన నిబంధనలు పాటించలేదని అమెరికా అధికారులు చెప్తున్నదానిలో వాస్తవం లేదని ఒక వ్యాపారి తెలిపాడు. ప్రక్రియ పూర్తయ్యాకే పిపిక్యూ203 ఫారమ్ ఇచ్చారనీ, యూఎస్‌డీఏ అధికారి జారీ చేసిన ఆ ఫారమ్ లేకుండా ముంబయి ఎయిర్‌పోర్టులో మామిడి పండ్లను విమానంలోకి ఎక్కించటానికి కూడా అనుమతించరని వివరించాడు.

## తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా

హైదరాబాద్,మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ. 13,650 నుంచి తిరిగి రూ. 7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతక్క. మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో. దాన్నే తిరిగి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ. 13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ. 7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచేయించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది. బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో! అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు తమ హక్కుల కోసం మంత్రిని, అధికారులను అనేకసార్లు కలిసినా, ప్రభుత్వం స్పందించలేదు. బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంపై ప్రశ్నించిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో మళ్లీ పాత జీవోను తిరిగి విడుదల చేస్తూ, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తున్నామని ప్రచారం చేసుకున్నారు. ఒకే పనికి రెండు సార్లు జీవోలు జారీ చేసి, రాజకీయ ప్రచారం చేసుకోవడం తప్ప, మినీ అంగన్వాడీలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి మరీ మహిళలను మోసం చేశారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేస్తామని మోసం, రాష్ట్రంలో ప్రతి మహిళకు 2,500 రూపాయలు ఇస్తామని మోసం, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తానని మోసం, లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని మోసం, కల్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఇస్తామని మోసం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీ-లు ఇస్తానని మోసం, అంగన్వాడీలకు 18,000 నెలసరి జీతం పెంచుతా మని మోసం, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలను చేస్తామని మోసం. ఇలా కాంగ్రెస్ మహిళలకు చేసిన మోసాల లిస్ట్ రాస్తే చాంతాండంత అవుతుందన్నారు.

## తిరువూరు నగర పంచాయతీ వ్యవహారం

విజయవాడ,తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడం అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో కే.మాధురి ప్రకటించారు. సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మంది సభ్యులు హాజరయ్యారు. దీంతో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు తదుపరి ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్డీవో వెల్లడించారు. మంగళవారంఉదయం ఎనిమిది మంది కౌన్సిలర్లు, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్.. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉంటే సభ నిర్వహణ జరుగుతుంది. కానీ కేవలం ఎనిమిది మంది సభ్యులు మాత్రమే హాజరుకావడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు- ఆర్డీవో ప్రకటించారు. నగర పంచాయతీ ఎన్నికల కోసం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు- చేశారు. తిరువూరు పట్టణంలో గత రెండు రోజులుగా ఈ ఎన్నిక ఉత్కంఠకు దారి తీసింది. ఈ ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు- చేశారు. ఎన్నిక జరిగే ప్రాంగణానికి ఎవరినీ అనుమతించలేదు. కేవలం సభ్యులను మాత్రమే అనుమతించారు. సోమవారం వైసీపీకి చెందిన ముఖ్య నేతలు ఎన్నిక జరిగే ప్రాంతానికి వచ్చి హడావుడి చేసినట్లు సమాచారం తెలిసింది. వారితో కూడా సభ్యులపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అధికారులు వారికి తొల్గకుండా నిబంధన ప్రకారం ముందుకు వెళ్లారు. పలువురు సభ్యులను రానీయకుండా వైసీపీ అడ్డుకుంటోందని... వారందరిని కూడా వైసీపీ చెందిన కీలక నేతలు ఎక్కడో తీసుకెళ్లి దాచిపెట్టారని టీడీపీ సభ్యులు చెబుతున్నారు. కాగా.. తిరువూరు నగర పంచాయతీ 13వ వార్డు కౌన్సిలర్ ఇవనూరి చిన్నారిని ఐదు రోజులు క్రితం తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్ కారులో తీసుకుని వెళ్ళారని చిన్నారి తండ్రి, కొడుకు ఆందోళనకు దిగారు. తమ కూతురిని అప్పచెప్పాలని టీ-డీపీ నాయకులతో కలిసి నల్లగట్ల స్వామిదాస్ ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో స్వామి దాసు ఇంటి ముందు వైసీపీ నాయకులకు, టీ-డీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు- చేసుకుంది. వెంటనే రంగ ప్రవేశం చేసిన పోలీసులు.. ఎటు-వంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

## అన్యాయం చేసిన వారికి శిక్షలు తప్పవు

అమరావతి,అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండని అంటూ జగన్ హెచ్చరించారు. మీకు శిక్ష తప్పదన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి సర్కార్, అధికారులు, పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది.. కానీ, కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు.. కేసులకు, జైళ్లకూ భయపడకూడదు.. అలా అయితేనే రాజకీయాలు చేయగలం.. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి అని ఫైర్ అయ్యారు.ఇక, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీ-డీపీ పోటీ-కి ప్రయత్నంచేస్తోంది.. మెజార్టీ వైసీపీ ఉందంటే ఎన్నికను ఆపుతున్నారు.. పోలీసులు.. వైసీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు. టీ-డీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు.. కానీ, రేపు కచ్చితంగా వైసీపీకి కార్యకర్తే నంబర్ వన్ అని పేర్కొన్నారు.. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి... మనకూ టైం వస్తుంది.. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం.. రి-టైర్డ్ అయిన వారిని కూడా లాక్కుని వస్తాం.. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం.. అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం అని హెచ్చరించారు. చంద్రబాబు నాటిని విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి.. మహిళలు అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతున్నారు.. ఇలా కేసులు మీదు కేసులు పెడుతున్నారు.. వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. దళితుడైన నందిగం సురేష్ విషయంలోనే ఇలాగే దారుణాలు చేస్తున్నారు.. సుమారు నెలన్నరకుపైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ కేసుపెట్టి జైల్లో వేశారు అంటూ మండిపడ్డారు.

## లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు

న్యూఢిల్లీ,హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై దేశద్రోహం ఆరోపణలతో విచారణను భారత ఇంటెలిజెన్స్ ముమ్మరం చేసింది. ఈ కేసులో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్, ఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారుల పాత్రను లోతుగా పరిశీలిస్తుంది. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్పగించాలని ఆలోచనలో కేంద్ర హోం శాఖ ఉంది. ఈ ఏజెన్సీ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన కేసులను మరింత లోతుగా దర్యాప్తు చేస్తుంది. కాగా, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి మల్హోత్రాకు ఉన్న సంబంధాలు, ఆమె అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీపై మరిన్ని వివరాలను సేకరించడానికి ఈ ఏజెన్సీ ఎం-కై-÷-వరీ చేయనుంది. అయితే, జ్యోతి మల్హోత్రా వెనుక భారీ కుట్ర దాగి ఉందని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. యూట్యూబర్ జ్యోతితో సహా మొత్తం 14 మంది పాక్ గూఢచారులను ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. ఈ వ్యక్తులు పాకిస్తాన్ ఐఎస్ఐకి ఏజెంట్లు-గా, ఇన్ఫార్మర్లుగా పని చేసినట్లు విచారణలో తేలింది. గత రెండు వారాలుగా నార్త్ ఇండియాలోని వివిధ ప్రాంతాల్లో ఈ అరెస్టులు కొనసాగాయి. దర్యాప్తు సంస్థలు జ్యోతి మల్హోత్రాతో సంబంధం ఉన్న దేశంలోని ఇతర వ్యక్తులను కూడా విచారణ చేస్తున్నారు. ఈ కుట్రలో పాకిస్తాన్ హైకమిషన్ అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు వివిధ కోణాల్లో ఆమె నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్‌ల్లో ఆమె చేసిన పర్యటనలపై వారు ప్రధానంగా దృష్టిసారించారు. నిందితురాలిని విచారించేందుకు ఎన్ఐఏ బృందం ఇక్కడికి వచ్చిందని హిస్సార్ ఎస్పీ శశాంక్‌కుమార్ సావన్ మీడియాకు వెల్లడించారు. ఇప్పటివరకు సేకరించిన సమాచారం ప్రకారం 2018లో ఆమెకు పాస్‌పోర్టు వచ్చింది. 2028 వరకు దానికి గడువు ఉంది. పాస్‌పోర్టు వచ్చినప్పటినుంచి ఆమె పాకిస్థాన్, చైనా, దుబాయ్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఇండోనేసియాల్లో ప్రయాణించింది.

# కాల్పుల విరమణలో సమాధానం లేని సవాళ్లు



సెంట్రల్ డెస్క్:సరిహద్దులకు ఇరువైపులా వున్న ప్రజలకు ఉపశమనం లభించింది. భారత్ పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు సాగిన సైనిక సంఘర్షణ ముగింపుకొచ్చింది. అయినా సరే రాత్రి పొద్దుపోయాక కూడా తుపాకీ మోతలు వినిపించాయి. అయితే తర్వాత ఇరు దేశాల డిజిఎంవోలు కాల్పుల విరమణ జరిగిందని ధృవీకరించారు. యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి సద్దుమణిగాయని వెల్లడించారు. ఏమైనా ఈ మూడు వారాలు దక్షిణాసియాలో నాటకీయమైన పరిణామక్రమాన్ని ఆవిష్కరించాయి. ఒక వినాశకర పోకడను వెల్లడించాయి. 26 మంది అమాయకులను బలిగొన్న అమానుష హత్యాకాండతో ఈ ఘటనల పరంపర మొదలైంది. అమాయ కులైన ఆ పర్యాటకులను కాపాడేందుకు ప్రాణాలే త్యాగం చేసిన స్థానిక కాశ్మీరీ అశ్వికుడు కూడా వారిలో వున్నాడు. పర్యాటకులనే లక్ష్యంగా చేసుకుని మత విశ్వాసాన్నిబట్టి ఎంపిక చేసుకుని టెర్రరిస్టులు ఈ హత్యాకాండకు పాల్పడ్డారన్నది స్పష్టమే. లష్కరే తోయిబా ఈదాడి వెనక వున్నదనీ, హం తకులతో వారు టెలిఫోన్‌లో మాట్లాడుతున్నారని సైన్యం విడుదల చేసిన స్పష్ట మైన సాక్ష్యాధారాలు చెబుతున్నాయి. అప్పటికీ ఇంకా సందేహా లేమైనా మిగిలివుంటే-వాటికీ ఆస్కారం లేకుండా పాక్ పాలక వ్యవస్థ గౌరవ లాంఛనాలు ప్రదర్శించిన టెర్రరిస్టుల చిత్రపటాలు కూడా తర్వాత సాగిన సైనిక చర్యలో లభ్యమైనాయి.

అటు మద్దతు.. ఇటు విద్వేషం..

ఈ విధంగా వాస్తవాలేమిటో నగంగా బయటపడ్డాక శిక్షించే చర్య తీసుకోవడం తప్ప మరో అవకాశమేదీ లేకుండా పోయింది. ఈ ఘటనపై చాలా సహేతుకమైన ఆగ్రహంతో రగిలిపోయిన ప్రజలు ప్రస్ఫుటమైన ఐక్యతతో నిలవడం కనిపించింది. టెర్రరిజంపై చర్య తీసు కోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి మద్దతునిచ్చాయి. అదే సమయంలో అది టెర్రరిస్టులపై చర్యగా తప్ప పూర్థిస్థాయి యుద్ధంగా ఉండరాదని కూడా అత్యంత విశదంగా స్పష్టం చేశాయి. సరిగ్గా సమయంలోనే కాశ్మీరీలకు, ప్రత్యేకించి ముస్లి ంలకు వ్యతిరేకంగా ఒక విద్వేష ప్రచారం మొదలైంది. చాలాకాలంగా పెంచి పోషించిన విద్వేషయంత్రాంగం రంగంలోకి దిగింది. ముస్లింలు, ఇంకా ఆ మాటకొస్తే పూర్తిస్థాయి యుద్ధం గురించి వ్యతిరేకంగా మాట్లాడిన వారెవరైనా సరే అలాంటి వారందరినీ లక్ష్యంగా చేసుకొని దాడి ప్రారంభమైంది. నిజానికి ఇది చాలా కాలం కిందటే జరిగి వుండవలసింది.అయితే సైనిక బలగాలు తమ లక్ష్యం టెర్రరిస్టు యంత్రాంగాన్ని విధ్వంసం చేయడం తప్ప పాకిస్తాన్ ప్రజల పైన గాని, పాలక వ్యవస్థ పైన గాని దాడి కాదన్న అంశాన్ని నొక్కి చెప్పేలాగా వ్యవహరించినందుకు ధన్యవాదాలు చెప్పాలి. అందువల్లనే సైనిక బలగాల ప్రతినిధులు మీడియాతో మాట్లాడినప్పుడు వత్తిపరంగా తమ లక్ష్యాలను నొక్కిచెబుతూనే మాట్లాడారు. సహజంగా దీనివల్ల విద్వేష ప్రచారకుల కోపం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వాన్ని నడిపించే రాజకీయ నాయకత్వం ఈ విద్వేష చర్యల పట్ల నోరు విప్పకపోవడం ఒక ప్రమాదకర లక్షణంగా స్పష్టమైంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు సైనిక కార్యకలాపాలు ముగిసిపోవాలని తహతహలాడుతున్నారు. దేశం ఇతర ప్రాంతాల్లోనూ ప్రజలు, సామాన్యులు నష్టపోతున్నారు. పూంచ్, రాజౌరి ప్రాంతాల్లోని ప్రజలు దీనివల్ల కడగండ్లపాలయ్యారు. విద్యార్థులు, వలస కార్మికులు అందరి కంటే ఎక్కువగా దెబ్బతిన్నారు. అంతిమంగా పరిస్థితులు చేయిదాటక ముందే కాల్పుల విరమణ అమలు చేయాల్సి వచ్చింది.

పార్లమెంటు చర్చకు నిరాకరణ

సరిగ్గా ఈ సమయంలో అసలు రహస్యం బహిర్గతమైంది. అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకముందే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ప్రభుత్వ మధ్యవర్తిత్వంతో ఇరుపక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని ట్వీట్ చేశారు. ఇది భారత ప్రభుత్వాన్ని ఇరుకులో పెట్టింది. ప్రత్యేకించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండుసార్లు జరిగిన అఖిలపక్ష సమావేశాలకు హాజరు కాకపోవటం ఇందుకు తోడైంది. దీనిపై ప్రభుత్వం చెప్పే కథనం ఒప్పించేదిగా లేదు. ఈ నేపథ్యంలో ఈ మొత్తం పరిణామ క్రమాన్ని పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరపి చర్చించాలనే కోర్కె ప్రతిపక్షాల నుంచి వచ్చింది. ఇందుకు ప్రభుత్వం వెనకడుగు వేస్తున్నది. పార్లమెంటు భవనంలో మెట్లకు శిరసాభివందనం చేసి, దాన్ని ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించి, వినయ విధేయతలు ప్రకటించి, ప్రధానిగా ప్రయాణం ప్రారంభించిన నరేంద్ర మోడీ ఇప్పుడు మాట్లాడటం లేదు. ఈ మార్పు ఎందుకు వచ్చిందో తెలియడానికి మనం గత పదేళ్ల చరిత్ర మొత్తంలోకి వెళ్లనవసరం లేదు. అయితే పార్లమెంట్ సమావేశాలు జరపాల్సిన ఆవశ్యకత మాత్రం మాసిపోయేది కాదు. ట్రంప్ సామ్రాజ్యవాద తరహా ప్రకటన మోడీ ఘన భంగిమలకు తూట్లు పొడిచింది.ఏది ఏమైనా ప్రభుత్వం కదలిక చూపక తప్పని పరిస్థితి ఇది. అయితే ప్రతిపక్షం నుంచి మద్దతు ఉన్నప్పటికీ ప్రభుత్వం పార్లమెంటును ఎదుర్కోవడానికి జంకుతున్నది. కార్యశీల ప్రజాస్వామ్య వ్యవస్థలో ముందుకు వచ్చే ప్రశ్నలకు అవకాశమివ్వడం లేదు.

మళ్లీ దెబ్బతీసిన ట్రంప్, పాక్‌కు ఆశీస్సులు

ఈ సమయంలో ఇరకాటం నుంచి బయట పడటానికి ప్రధాని పార్లమెంటును పక్కకు పెట్టి నేరుగా దేశాన్ని ఉద్దేశించి మాట్లాడే మార్గం ఎంచుకున్నారు. అయితే ఆ తర్వాత ప్రధాని ప్రియతమ నేస్తమైన డోనాల్డ్ ట్రంప్ నుంచే తిరుగులేని ఎదురు దెబ్బ తగిలింది. కాల్పుల విరమణకు దారి తీసిన ఘటనల క్రమాన్ని ఆయన బట్టబయలు చేశారు. సైనిక శత్రుత్వాల తీవ్రతను భారత పాకిస్తాన్ ప్రభుత్వాలు రెండూ గుర్తించక తప్పని పరిస్థితిని ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ నుంచి వచ్చిన ఈ రెండు జోక్యాలు ప్రభుత్వం ప్రభుత్వం ఒత్తిడికి తట్టుకోలేక పోయిన అసహాయతను బహిర్గతం చేశాయి. వారు కోరిన మేరకు వంద కోట్ల డాలర్ల రుణం వేగంగా మంజూరు చేయడం ద్వారా పాకిస్తాన్ పాలక వ్యవస్థకు ఆశీర్వాదం లభించింది. పాకిస్తాన్ సైనిక దళాలు అత్యున్నత పాత్ర వహిస్తున్నప్పుడు ఈ డబ్బు ఎవరి చేతిలో పోతుందో ఎవరైనా ఊహించవ చ్చు.సైనిక చర్యలతో పాటు దౌత్యపరమైన మార్గాల వంటివి కూడా అన్వేషించాలని ప్రతిపక్షాలు చేసిన సూచనను పెడచెవిన పెట్టడమే ఇక్కడ విషాదంగా మారింది. ఈ సూచనను విస్మరించిన దాని ఫలితం ఇప్పుడు అందరికీ కనిపిస్తుంది. 25 సభ్య దేశాలుగల ఐఎంఎఫ్ పాలక మండలిలో ఇండియా ఒక్కటే ఏకాకిగా ఓటింగ్ నుంచి దూరంగా ఉండిపోవాల్సి వచ్చింది. టెర్రరిస్ట్ కార్యకలాపాలకు ప్రేరణగా నిలిచిన పాకిస్తాన్ ఏకగ్రీవంగా రుణం పొందగలిగింది. ప్రధానమంత్రి దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించడానికి కొన్ని గంటల ముందే ట్రంప్ ఈ దారుణ పరిస్థితికి మరింత ఆజ్యం పోశారు. ఎవరూ ఏదీ ఊహించుకోవాల్సిన అవసరం లేకుండా చేశారు ఆయన. రెండు ఇరుగు పొరుగు దేశాలను లొంగదీసుకోవడానికి ఆర్థిక వాణిజ్య అస్త్రాలను అమెరికా ప్రయోగించినట్లు ట్రంప్ ప్రకటించాడు.

దీనస్థితిలో వీరంగం

మొత్తానికి చూస్తే భారతదేశ మృతుల గురించిన ప్రస్తావన లేదు. పహల్గాం ఘాతుకానికి పాల్పడిన వారి అప్పగింత లేదు. భారతదేశ సామాన్యులు ఎదుర్కొన్న విపరీత సమస్యల సంగతి సరేసరి. ఇవన్నీ ఒక దీనాతిదీన పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయి. టెర్రరిస్టులు మతపరమైన విభజన తేవాలని చాలా గట్టి ప్రయత్నాలే చేశారు. ఆ విషయం విదేశాంగ శాఖ కార్యదర్శి సూటిగానే ఒప్పుకున్నారు. అలాంటి సమయంలో ఈ విద్వేష ప్రచారాలపై పోరాటం అన్నది టెర్రరిజం పైన విస్తఅత పోరాటంలో భాగం కావాల్సింది. కానీ హతవిధీ! హిందుత్వ దళాల విద్వేష ప్రచార యంత్రాంగం రక్తపిపాసతో రేగిపోయింది. వచ్చిన ఈ ఫలితాన్ని అంగీకరించడానికి అది సిద్ధంగా లేదు. వారి దురాగ్రహం మనం అర్థం చేసుకోవచ్చు. మే 8వ తేదీన వారు వీరావేశంతో ఊగి పోయారు. ప్రధాన మీడియాలో కూడా కట్టు కథలతో నిజాలను కప్పిపుచ్చుతూ చిందులు తొక్కారు. పాకిస్తాన్ ఏ స్థాయిలో సర్వనాశనమై పోయిందో కథలు కథలుగా వినిపించారు.ఈ పోకడలు దేశ ప్రయోజనాలకు హాని కలిగించాయి. అంతర్జా తీయ సమాజంలో భారత దేశ ప్రతిష్టను దెబ్బతీశాయి. అందు వల్లనే ఇది లౌకిక దేశమని, కార్యశీల ప్రజాస్వామ్యమని వివరిం చేందుకు విదేశాంగ కార్యదర్శి, సాయుధ బలగాల ప్రతి నిధులు ఎంతో శ్రమపడ్డారు. తమ 'అధినేత'ను ప్రశ్నించలేని పరిస్థితిలో పై శక్తులు విదేశాంగ కార్యదర్శిని లక్ష్యంగా చేసు కోవటం ఆశ్చర్యం కలిగించదు. హిమాన్షి నర్వాల్ తర్వాత వారి ఘోరమైన ట్రోలింగుకు గురైన వ్యక్తి విదేశాంగ కార్యదర్శి అయ్యారు.

# కాళేశ్వరం కమిషన్ దూకుడు

హైదరాబాద్, కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలోభారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు- మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిష న్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం



మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

## దిద్దుబాటు చర్యలల్లో బీజింగ్

బీజింగ్,అమెరికాతో టారిఫ్ యుద్ధం తరవాత పరిస్థితుల్లో కొంత ప్రతికూల వాతావరణం ఏర్పడడంతో చైనా దిద్దుబాటు చర్యలకు దిగింది. దేశీయంగా ఖర్చులను తగ్గించుకునే పనిల పడింది. ఈ క్రమంలో మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులోభాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్ ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈమేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. అందులోభాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు-, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటు చర్యగా ప్రభుత్వం అభివర్ణించింది. ఇటీవల కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా నష్టాలను చూస్తోంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులోభాగంగా అక్కడి అధికారులను ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది.

## రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

హైదరాబాద్,రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీ-ని మాయ చేసి నైట్ -టైంలో ఎంట్రీ- ఇచ్చినట్లు- పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫోటోలను తన సిస్టంకు కూడా పంపించాడని భయపెట్టాడు. దీంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దీంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు.జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి లోపలికి వెళ్ళాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్డ్ డిస్క్‌ను చోరీ చేసుకుని వెళ్ళిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజభవన్ అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫోటోలు ఉండడంతో ఆ సాక్షియాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడాడ్డని తెలిసింది. దీంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు. తొలుత రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కీలక హార్డ్ డిస్కులు, ఫైళ్లు మాయం అయినట్లు- ప్రచారం జరిగింది. అయితే ఫైళ్ల మాయంపై పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ వివరణ ఇచ్చారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ.. తన ఫోటోలను ఐటీ- ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు- తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని.. ఈ ఘటన తర్వాత శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారన్నారు. మార్ఫింగ్ చేసిన ఫొటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్కల కోసం శ్రీనివాస్ మళ్ళీ రాజ్ భవన్‌కు 14న వచ్చాడని.. హెల్మెట్ ధరించి హార్డ్ డిస్కలను దొంగలించా డన్నారు. దీనిపై దర్యాప్తు చేసి శ్రీనివాస్‌పై మరో కేసు నమోదు చేశామని.. 15న అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు-, ఫైల్స్ చోరీ అవ్వలేదని.. రాజ్ భవన్‌లో ఎలాంటి బయట వ్యక్తుల చోరీ జరగలేదని ఏసీపీ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.

## పనిచేసిన వారికే పార్టీలో పదవులు

నంద్యాల,మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సంచలన వ్యాఖ్యలు చేశారు.: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.: మాకు తెలియకుండా ఎవరైనా పదవులు తెచ్చుకుంటే వారిని నియోజకవర్గంలో కూడా అడుగుపెట్టనివ్వం అంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.: పదవులు ఇవ్వాలనుకుంటే మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి మాత్రమే ఇవ్వండి అని సూచించారు.: లేకపోతే అసలు పని చేయని వాళ్లకి పదవులు ఇస్తే అది కరెక్ట్ కాదు అని హితవుచెప్పారు.: ఈ విషయం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు.: పార్టీ కోసం, భూమా కుటుంబం కోసం పనిచేసిన వారికి తప్పకుండా పదవులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.: అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలోనే కాదు.: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విపక్షాలతో పాటు=.: కొందరు సొంత పార్టీ నేతలను కూడా టార్గెట్ చేస్తూ భూమా అఖిల ప్రియ పలు సందర్భాల్లో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే.: అయితే, ఇప్పుడు మినీ మహానాడు వేదికగానే.: అది కూడా పార్టీ నేతలపై భూమా అఖిలప్రియ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆళ్లగడ్డ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయింది.: మరోవైపు, మన దేశ సైనికులకు సంఘీభావంగా ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నేతృత్వంలో తిరంగా ర్యాలీ నిర్వహించిన విషయం విదితమే.: ఈ సందర్భంగా పాకిస్తాన్ యుద్ధంలో అమరవీరుడైన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు అఖిల ప్రియ నివాళులు అర్పించారు. చాలా రోజుల తర్వాత జాతీయ జెండాను పట్టు=కున్నానని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యే అఖిల ప్రియ తన ఐదు నెలల జీతాన్ని ఆర్మీకి విరాళంగా ప్రకటించిన విషయం విదితమే.: ఇక, టీ=డీపీ మినీ మహానాడులో ఎమ్మెల్యే అఖిల ప్రియ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పనులను చేసుకొని 60 శాతం, 40 శాతం కమిషన్లు తీసుకుందామంటూ వైసీపీ నాయకులు రాయబారం పంపారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈరోజు గెలిచామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా కాకుండా.: ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాం అని హామీ ఇచ్చారు. ఈ గెలుపు తనది కాదని, ప్రజల గెలుపు అని ఎమ్మెల్యే అఖిల ప్రియ చెప్పుకొచ్చిన విషయం విదితమే.:

# మోడీ గాలి తుస్సుమని తీసిన పెద్దాయన!



న్యూఢిల్లీ,భారత ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలకు వెళ్ళినప్పుడు లభించే అద్భుతమైన సాదర స్వాగతం, అంతర్జాతీయ వేదికలపై ఆయనకు పెరుగుతున్న ప్రతిష్ట గురించి విస్తృతంగా చర్చ జరుగుతోంది. అమెరికాలో 'హౌడీ మోడీ' వంటి భారీ సభలు, సౌదీ అరేబియాలో ఫైటర్ జెట్ ఎస్కార్ట్, రష్యాలో పుతిన్ ఆదరణ వంటి సంఘటనలు మోడీ విదేశీ సంబంధాలను బలోపేతం చేశాయని కొందరు విశ్లేషిస్తున్నారు. అయితే, ఈ ప్రతిష్ట నిజంగా ఎంతవరకు ప్రయోజనకరం అనే దానిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల చేసిన తీవ్ర విమర్శలు నిజంగానే చర్చనీయాంశమైంది. మోడీ ప్రతిష్ట కేవలం డంబాచారమేనా? భారత్ కు ఆపద వస్తే ఏ దేశం ఎందుకు మద్దతు ఇవ్వలేదన్న ప్రశ్న ఉదయిస్తోంది.. పాకిస్తాన్ ఉగ్రదాడి విషయంలో ఏ దేశమూ భారత్‌కు మద్దతు ఇవ్వలేదని, మోడీ ప్రతిష్ట మసకబారిందని ఖర్గే ఆరోపించారు. భారత్ దాడులు చేస్తే అమెరికా సపోర్టు చేయకుండా "భారత్–పాక్" రెండూ తమకు సమానమే అని, యుద్ధం ఆపించేయడంలో చొరవ చూపడం మోడీకి స్నేహితుడైన ట్రంప్ వైఖరిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ట్రంప్ ఏకంగా భారత్ తో సమానంగా పాకిస్తాన్‌కు వత్తాసు పలకడంతో మోడీ ప్రతిష్ట మసకబారిందన్న విమర్శలు ఉన్నాయి. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ "మోడీ గాలి తీసేశాడు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. ఇంతటి పరపతి ఉన్న మోడీకి పాకిస్తాన్ యుద్ధం వేళ ఏ దేశం నుంచి మద్దతు దొరకలేదని, భారత్ ఏకాకిగా మారడానికి ఎన్డీఏ ప్రభుత్వం కారణమని ఆయన తీవ్రంగా విమర్శించారు. మోడీ పర్యటనలు కేవలం ఫొటోలకు మాత్రమే పరిమితమయ్యాయని ఖర్గే 'Xµ వేదికగా ఆరోపించారు. "ఎన్డీఏ ప్రభుత్వ విదేశీ విధానంలో భారత్ ఏకాకిగా మిగిలింది" అని ఖర్గే అన్నారు. "ప్రధాని మోదీ గత 11 ఏళ్లలో 151 విదేశీ పర్యటనలకు వెళ్లారు. అందులో యూఎస్‌నే పదిసార్లు సందర్శించారు. ఇంత చేసినప్పటికీ పాకిస్థాన్ ఉగ్రదాడి విషయంలో ఏ దేశమూ భారత్‌కు మద్దతు ఇవ్వలేదు. మోదీ పర్యటనలు కేవలం ఫొటోలకు మాత్రమే పరిమితమయ్యాయి" అని ఖర్గే చేసిన విమర్శలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. ఖర్గే వ్యాఖ్యలు భారత విదేశాంగ విధానంపై, ముఖ్యంగా ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహాలపై విస్తృత చర్చకు దారితీశాయి. మోడీ విదేశీ పర్యటనలు నిజంగా దేశానికి ఎంతవరకు ప్రయోజనం చేకూరుస్తున్నాయనేది ఆలోచించాల్సిన విషయంగా మారింది. అంతర్జాతీయ వేదికలపై ప్రధాని వ్యక్తిగత సంబంధాలు, లభించే స్వాగతాలు దేశ ప్రయోజనాలను ఎంతవరకు కాపాడగలుగుతున్నాయి అనే అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశం నుంచి ఎదురవుతున్న సమస్యల విషయంలో అంతర్జాతీయ మద్దతు కూడగట్టడంలో భారత్ ఎందుకు వెనుకబడిందనే ప్రశ్నలకు ప్రస్తుత విమర్శలు సమాధానం కోరుతున్నాయి.

### క్వారీలో రాళ్లుకూలి ఐదుగురు కూలీల దుర్మరణం

చెన్నై,తమిళనాడు లోని శివగంగ జిల్లా మల్లకొట్టాయ్ లోని ఓ ప్రైవేట్ రాళ్ల క్వారీలో అకస్మాత్తుగా రాళ్లు కూలి ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు మురుగనందం, ఆరుముగం, గణేశన్, ఆండిచామి, తమిళనాడుకు చెందిన వారు కాగా, హర్షిత్ ఒడిసాకు చెందిన వాడు. గాయపడిన వారిని మదురై ఆస్పత్రికి తరలించారు.

# సైనికుల దుస్తుల్లో టెర్రరిస్టులు.. భయపడుతున్న కాశ్మీరీలు..



జమ్మూ కాశ్మీర్: పహల్గామ్ ఉగ్రవాద దాడితో వణికిపోయిన జమ్మూ కాశ్మీర్ ప్రజలను మరో సమస్య వెంటాడుతుంది. టెర్రరిస్టులు సైనికుల దుస్తులు ధరించి సంచరిస్తుండటంతో స్థానికులకు కొత్త సమస్య ఎదురవుతుంది..దీంతో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య తేడాను గుర్తించలేక అయోమయానికి గురవుతున్నారు స్థానిక ప్రజలు. అటు భద్రతా సిబ్బందికి ఉన్న ముప్పును పసిగట్టడంలోనూ ఇబ్బందులు వస్తున్నాయి. పహల్గామ్ దాడి జరిగినప్పటి నుంచి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తుంది. అయితే, ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో టూరిస్టులపై టెర్రరిస్టులు పాశవికంగా దాడి చేశారు. ఆ రోజు కాల్పులు జరిపిన దుండగులు కూడా భారత సైనిక దుస్తుల్లో వచ్చారని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. దీంతో ఆ దిశగా భద్రతా బలగాలు విచారణ చేపట్టాయి. ఆ తర్వాత కూడా ఉగ్రవాదులు అదే పంథా కొనసాగిస్తున్నట్లు భద్రతా సిబ్బంది తేల్చింది. ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో టెర్రరిస్టులు సైనికుల దుస్తుల్లో కనిపించినట్లు తెలుస్తుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. అనుమానస్పందగా కనిపిస్తే.. తమకు సమాచారం అందించాలని ఇండియన్ ఆర్మీ పేర్కొనింది. మరోవైపు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలు ఏకం కావాలని ఇజ్రాయెల్‌లోని భారత రాయబారి జేపీ సింగ్ కోరారు. పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత్ విజయవంతంగా చేపట్టిన "ఆపరేషన్ సింధూర్"తో పాక్ కు తగిన బుద్ధి చెప్పాం అన్నారు. అమెరికా తరహాలోనే పాకిస్తాన్ కూడా టెర్రరిస్టులను భారత్ కు అప్పగించాలన్నారు. భారత్ పాక్‌కు నీటిని అందిస్తే.. వారు మా దేశంపై ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్నారని మండిపడ్డారు.

# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ



న్యూఢిల్లీ,వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనాని కి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరపున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరపున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధం చింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానపుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరపు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ సంజీవ్ ఖాన్నా చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు.

# సక్సెస్ కి బ్రాండ్ అంబాసిడర్ బీజేపీనా ?



న్యూఢిల్లీ,బీజేపీకి రాజకీయ దశ బాగానే ఉంటుంది. ఆ పార్టీ లక్ ఏంటి అంటే తనతో కలిసిన పార్టీలను సైతం విజయం అంచులకు చేర్చడం. ఇక బీజేపీ వ్యూహాలు అయితే పక్కాగా ఉంటాయి. అవి ప్రత్యర్థుల అంచనాలకు అందవు. లేకపోతే 1984లో కేవలం రెండు సీట్లకే పరిమితం అయిన బీజేపీ 1989 నాటికి 85 సీట్లను సాధించడం అంటే ఆషామాషీ వ్యవహారం కానే కాదు. ఇక బీజేపీకి బలం లేని చోట ఏ మాత్రం మొహమాటపడకుండా పొత్తులను ఆశ్రయిస్తుంది. అలా కలసి వచ్చిన మిత్రులతో కలసి తానూ లాభపడుతుంది. దక్షిణాదిన బీజేపీకి బలం చాలా తక్కువ అయినా బలమైన తెలుగుదేశంతో జతకట్టి ఆ పార్టీ విజయాలను దక్కించుకుంటోంది. టీడీపీకి సక్సెస్ ఇస్తూ వస్తోంది. ఉమ్మడి ఏపీలో 1999లో బీజేపీ టీడీపీ కలసి సక్సెస్ కొట్టాయి. అలా బాబు రెండోసారి సీఎం అయ్యారు. ఇక 2014లో మరోసారి అదే మ్యాజిక్ రిపీట్ అయింది. కేంద్రంలో మోడీ ఏపీలో బాబు విజయం సాధించారు. 2024లో కూడా సేమ్ సీన్ అందరికీ ఆశ్చర్యపరుస్తూ కొనసాగింది. ఇలా చూసుకుంటే కనుక బీజేపీకి ఏపీలో బలం ఏముంది అన్నది ప్రశ్న కాదు. ఆ పార్టీ అందించే నైతిక మద్దతు అలాగే ఆ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బలమైన పార్టీగా అందించే సహకారం ఇవన్నీ కూడా కొలమానంగా తీసుకోవాలని అంటున్నారు. బీజేపీ ఏపీ రాజకీయాల్లో కృష్ణుడు పాత్ర పోషిస్తోంది అన్న మాట. 2019 ఎన్నికల్లో తమను కాదని వెళ్ళిన టీడీపీని ఓడించాలని కసిగా బీజేపీ పనిచేసింది అని అంటారు. ఫలితంగా ఏపీలో అప్పటికే జనంలో పాజిటివిటీ ఉన్న వైసీపీ అత్యద్భుతమైన రాజకీయ ప్రదర్శన చేసి ఏకంగా 151 సీట్లను సాధించి అధికారంలోకి వచ్చింది. అయితే వైసీపీ ఒంటరిగానే పోరాడిన వెనక బేజేపీ మోరల్ సపోర్టు ఉందని ప్రచారం సాగింది 2024 ఎన్నికల్లో అన్ని విషయాలను ఆకళింపు చేసుకున్న మీదటనే చాలా విషయాలకు తలొగ్గి మరీ తెలుగుదేశం పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకుంది. కలసి ఉంటే కలదు సుఖం అన్న సూత్రాన్ని నమ్మి ఈ రోజున అధికారం అందుకుంది. ఇక 2014లో మొదట బీజేపీ పొత్తు కోసం చూసింది వైసీపీ వైపే అని ఒక ప్రచారంలో ఉన్న మాట. వైసీపీ కాదంటేనే టీడీపీ వైపు వెళ్ళారు అట అని భోగట్టాలుగా ప్రచారంలో ఉన్న మాట. ఇక 2024లోనూ అదే జరిగింది అని అంటారు. వైసీపీ తనకు ఉన్న మైనారిటీ ఓటు బ్యాంక్ ని చూసుకుని పొత్తులకు దూరం అయిందని చెబుతారు. బీజేపీకి అయితే పొత్తులు కావాలి. తాము బలపడాలి అని ఉంది. అందుకే ఆ పార్టీ చేసిన దాంట్లో తప్పు లేదని అంటారు. ఇదంతా ఎందుకు అంటే మూడున్నర దశాబ్దాల సుదీర్ఘమైన రాజకీయ అనుభవం కలిగిన నాయకుడుగా ఉన్న నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి బీజేపీ వైసీపీ పొత్తుల విషయంలో తాజాగా చేసిన వ్యాఖ్యలు అని అంటున్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోకుండా వైసీపీ తప్పు చేసింది అని ఆయన మాట్లాడారు. మరోసారి అలాంటి అవకాశం వస్తే పొత్తు పెట్టుకోవాలని తాము చెబుతామని ఆయన అంటున్నారు. అంటే బీజేపీతో పొత్తు అంటే సూపర్ హిట్టే అన్నది ఆయన మాటల ద్వారా వ్యక్తం అవుతోంది. మొత్తానికి చారిత్రాత్మక తప్పిదాలుగా వైసీపీ బీజేపీతో పొత్తు కలపకపోవడాన్ని ఆ పార్టీ నేతలు చూస్తున్నారు అని అంటున్నారు. అయితే 2004లో ఉమ్మడి ఏపీలో బీజేపీ టీడీపీ పొత్తు పెట్టుకున్నా కేంద్రంలో వాజ్ పేయి ప్రధాని కాలేదు, ఏపీలో బాబు మాజీ సీఎం అయిపోయారు. సో అన్ని వేళలా పొత్తులు కలసిరావు. కానీ కేంద్రంలో ఈ రోజుకీ బలంగా ఉన్న బీజేపీ దాని వెనక ఉన్న ఆరెస్సెస్ ఒక సంఘటిత శక్తిగా పనిచేస్తున్న వైనం. బలమైన ప్రచార మాధ్యమాలు కార్పోరేట్ శక్తుల వెన్ను దన్ను మద్దతు ఇవ్వన్నీ ఉన్న కమలం పార్టీతో దోస్తీ చేయడం ఏ రాజకీయ పార్టీకి అయినా మేలు చేస్తుంది అన్నదే ఎక్కువ సార్లు రుజువు అయిన సత్యం. ఆ విషయాల మీద రీసెర్చ్ చేశారు కాబట్టే బాబు కమలంతో తన దోస్తీ అని గట్టిగా చెబుతున్నారు. వైసీపీ అధినాయకత్వం మాత్రం ఇంకా రొటీన్ పాలిటిక్స్ నే నమ్ముకుంటోంది. మరి పార్టీలో హితైషులు చేస్తున్న సూచనలు అధినాయకత్వంలో మార్పుని తెస్తాయా అన్నదే చూడాల్సి ఉంది.

# ఈడీ ఎంట్రీతో ఇక దబిడిదిబిడే!



అమరావతి,ఏపీలో కలకలం రేపుతున్న మద్యం కుంభకోణం కేసు మంగళవారం మరో కీలక మలుపు తిరిగింది. ఇప్పటిదాకా ఈ కేసును రాష్ట్రంలోని కూటమి సర్కారు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు చేస్తుండగా తాజాగా ఈ కేసు దర్యాప్తులోకి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా ఎంట్రీ ఇచ్చేసింది. ఇదివరకే సిట్ నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసినా కోర్టుల నుంచి ఆ సంస్థకు ఈ కేసు దర్యాప్తునకు అనుమతి లభించలేదు. అయితే మంగళవారం ఈడీకి ఈ కేసు దర్యాప్తునకు కోర్టు అనుమతి లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ఏపీ ప్రభుత్వ మాజీ సలహాదారు కసిరెడ్డి రాజశేఖరరెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఇటీవలే ఈడీ అధికారులు విజయవాడలోని ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ పై ఇదివరకే విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు తీర్పును మాత్రం వాయిదా వేసింది. తాజాగా మంగళవారం ఈ పిటిషన్ పై కోర్టు తన తీర్పును వెలువరించింది. కసిరెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు ఈడీ అధికారులకు అనుమతి ఇస్తూ ఏసీబీ కోర్టు తన తీర్పులో చెప్పింది. వెరసి ఈ కేసు దర్యాప్తులో ఈడీకి తొలి అడుగు పడినట్టేని చెప్పక తప్పదు. కేసుల దర్యాప్తులో ఇతర సంస్థల విధి విధానాలకూ.. ఈడీ విధి విధానాలకు పూర్తిగా వైరుధ్యం ఉంటుంది. రాష్ట్ర పోలీసులు, ఏసీబీ, కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ నమోదు చేసే కేసుల్లో ఆయా నిందితులపై మోపిన అభియోగాలను ఆయా దర్యాప్తు సంస్థలే రుజువు చేయాల్సి ఉంటుంది. ఆ రుజువులను కాచుకుంటూ సాగితే%ౌ% నిందితులు బయట పడిపోవచ్చు. అయితే ఈడీ దర్యాప్తులో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నమనే చెప్పాలి. ఈడీ నమోదు చేసే కేసుల్లో నిందితులపై మోపే అభియోగాలు తప్పని నిందితులే నిరూపించుకోవాలి. అంటే ఇతర దర్యాప్తు సంస్థలు అన్నింటికంటే ఈడీ దర్యాప్తు పూర్తి భిన్నమన్న మాట. ఈ లెక్కన మద్యం కుంభకోణంలో కసిరెడ్డిపై గానీ, ఇతరత్రా నిందితులపై గానీ నమోదు అయిన అభియోగాలను ఈడీ అధికారులు నిరూపించాల్సిన పనే లేదు. ఆ అభియోగాలు తప్పని నిందితులే నిరూపించుకోవాల్సి ఉంటుంది. అంటే.. తమ సత్యశీలతను నిందితులు తామే నిరూపించుకోవాలన్న మాట. ఇది చాలా కష్టంతో కూడుకున్న పని అని న్యాయ నిపుణులు చెబుతారు. ఆయా కేసులపై ఎంతో అనుభవం, ఈడీ చట్టాలపై మంచి పట్టున్న వారు మాత్రమే ఈ కేసుల్లో నుంచి బయటపడతారని చెబుతారు. ఈ లెక్కన మద్యం కుంభకోణం దర్యాప్తులోకి ఈడీ ఎంట్రీతో నిందితులందరికీ దబిడిదిబిడేనని చెప్పక తప్పదు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం



పెద్దపల్లి,భూ సమస్యల శాశ్వత పరిష్కరారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నట్లు- చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ- శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల హామిలో భాగంగా ధరణి స్థానంలో భూభారతీ రెవిన్యూ చట్టం తీసుకొచ్చామని.. రాష్ట్రం నిధుల లేమితో సతమత మవుతున్న ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

### కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన నాదెండ్ల

అమరావతి, జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, 66 ఏళ్లు పైబడిన వృద్ధులకు డోర్ డెలివరీ చేస్తాని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడించారు. 29 వేల చౌక దుకాణాల ద్వారా గతంలో బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేది. గత వైకాపా ప్రభుత్వం ఎండీయూల పేరిట ఈ వ్యవస్థను నాశనం చేసింది. 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల కోసం రూ.1860 కోట్లు వృథా చేశారు. లబ్ధిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేక పోయారు. 30శాతం మందికి రేషన్ అందడం లేదని ఐవీఆర్ఎస్ సర్వేలో తేలింది. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జవాబుదారీతనం లేదు, సరకులు ఎటు వెళ్తున్నాయో తెలియదు. వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు ఈ వాహనాల ఆపరేటర్‌లపై నమోదయ్యాయి.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానానికి తప్పిన ప్రమాదం




హైదరాబాద్, మే 21: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో లుఫ్తాన్సా విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. బుధవారం ఉదయం ఫ్రాంక్‌ఫర్ట్ బయలుదేరిన విమానం రన్ వే మీదకు వెళ్లిన వెంటనే ముందు టైరులో సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని పైలట్ వెంటనే గుర్తించారు. దీంతో ఈ విషయాన్ని ఎయిర్ పోర్ట్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం వారి సూచన మేరకు విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోకి మళ్లించారు. ఈ సమయంలో విమానంలో 190 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానం టైర్‌ను ఎయిర్ పోర్టులోని సాంకేతిక సిబ్బంది పరిశీలిస్తున్నారు. మరోవైపు కొన్ని గంటల ఆలస్యంగా ఈ విమానం బయలుదేరుతోందని ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com